# పద్మ విభూషణ్,పద్మ భూషణ్,
# పద్మశ్రీ అవార్డు గ్రహీతలకు అభినందనలు



**– గృహ నిర్మాణ,సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి**

**ఏలూరు,మేజర్‌న్యూస్:** పద్మ విభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులు అందుకున్న తెలుగుజాతి ముద్దు బిడ్డలకు రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అభినందనలు తెలిపారు. వివిధ రంగాల్లో విశిష్ట కృషి చేసి ఎంతోమందికి దిక్సూచిగా నిలిచిన మీ జీవిత ప్రయాణం మాకు నిత్య స్ఫూర్తి.దువ్వూరి నాగేశ్వరరెడ్డికి పద్మ విభూషణ్(వైద్యం), నందమూరి బాలకృష్ణకి పద్మభూషణ్ (కళలు), మందకృష్ణ మాదిగకి పద్మశ్రీ (ప్రజా వ్యవహారాలు), మిరియాల అప్పారావుకి పద్మశ్రీ (కళలు), కె.ఎల్.కృష్ణయ్యకి పద్మశ్రీ (సాహిత్యం),మాడుగుల నాగఫణిశర్మకి పద్మశ్రీ(కళలు),పంచముఖి రాఘవాచార్యకి పద్మశ్రీ (సాహిత్యం) అవార్డులు దక్కడం తెలుగువారిగా మనకు గర్వకారణమన్నారు. వీరు చేసిన సేవలను గుర్తించి దేశంలోనే అత్యున్నత అవార్డులకు ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానిమోదీకి మంత్రి పార్థసారథి కృతజ్ఞతలు తెలిపారు.


18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా




## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను
# సాధించే దిశగా కృషి

– రైతాంగానికి రూ.4,435 కోట్లు పంట రుణాలు మంజూరు
– వ్యవసాయానికి 15 శాతం,పారిశ్రామికాభివృద్ధిలో 20 శాతం వృద్ధిరేటు సాధించే దిశగా ప్రణాళిక
– జాతీయ పతాకావిష్కరణ చేసి,పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన జిల్లా కలెక్టర్





**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్వేచ్ఛాభారతావని నిర్మాణానికి సహకరించిన ఎంతోమంది మహోన్నత వీరులకు, స్వాతంత్ర సమరయోధులకు కృతజ్ఞతలు తెలియ జేసుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా జిల్లా అభివృద్ధికి ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పిలుపునిచ్చారు.స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈసందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని కలెక్టర్ స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లాలో అమలు జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన సరిహద్దులను కాపాడే సైనికులకు, అన్నంపెట్టె రైతన్నలకు ,సాంకేతికంగా దేశాన్ని ముందుకు నడిపిస్తున్నశాస్త్రవేత్తలకు కృత్ణతలు తెలియచేద్దామన్నారు. పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పది సూత్రాలతో స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను సాధించే దిశగా జిల్లాయంత్రాంగంకృషి చేస్తోందన్నారు. వ్యవసాయ ప్రధానమైన ఏలూరు జిల్లాలో వ్యవసాయంతోపాటు పారిశ్రామికాభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని,వ్యవసాయరంగంలో 15శాతం, పారిశ్రామికా భివృద్ధిలో 20శాతం వృద్ధిరేటు సాధించే దిశగా ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాలో గ్రామాలను అభివృద్ధి చేసేందుకు ప్రతీ జిల్లా, మండల అధికారులు ఒక గ్రామాన్ని దత్తత తీసుకునే కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రైతాంగానికి 4435 కోట్ల రూపాయలు పంట


- తరువాయి 2లో..








# స్వరాజ్య యజ్ఞంలో ప్రాణాలర్పించిన
# త్యాగధనులకు నివాళులు

– గణతంత్ర వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్
– ప్రజా పాలనలోని అభివృద్ధిని ప్రతిబింబించేలా శకటాలు,స్టాళ్లు

**భీమవరం,మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు కలెక్టరేట్ పెరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ చదలవాడనాగరాణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాయుధ దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు.పెరేడ్ కమాండర్ ఆధ్వర్యంలో జిల్లా ఆర్మడ్ రిజర్వు, సివిల్ మెన్, ట్రాఫిక్ కాంటింజెంట్, ఎస్.టి.ఎఫ్ కాంటింజెంట్, విమెన్ కాంటింజెంట్, హెూం గార్డ్స్ దళాలుగౌరవవందనాన్ని సమర్పించారు.అనంతరం జిల్లా ప్రగతిపై సందేశాన్ని అందించారు. దేశస్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలుచేసి తమ ప్రాణాలను తృణప్రాయంగా భావించి స్వరాజ్య యజ్ఞంలో ప్రాణాలర్పించిన త్యాగధనులు జాతిపిత మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు,భగత్ సింగ్ లాంటి ఎందరో దేశ భక్తులు, జిల్లాకు చెందిన స్వాతంత్ర్యసమరయోధులుకారుమూరి బాపిరాజు, బొప్పన సుబ్బయ్య, శీలి రామారావు, ఆకెళ్ళ పార్థసారధి వంటి ఎందరో మహానుభావులతో పాటు దేశ భవిష్యత్తు కోసం అహర్నిశలు శ్రమించి తమ ప్రాణాలను ధార పోసినజవహర్‌లాల్ నెహ్రూ,సర్దార్ వల్లభాయ్ పటేల్, తిలక్, రాజాజీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ వంటి ఎందరోగొప్పగొప్ప దార్శనికులను


- తరువాయి 2లో..


# అధికారులలో జోష్ నింపిన 'హై టీ' కార్యక్రమం




**ఏలూరు,మేజర్‌న్యూస్:**జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం రాత్రి 'హైటీ' కార్యక్రమం చక్కని ఆహ్లాదకరం వాతావరణంలో జరిగింది.జిల్లా అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరయ్యారు.వారిని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి సాదరంగా ఆహ్వానించారు. ఏలూరు జిల్లా కలెక్టర్ బంగ్లలో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆధ్వర్యంలో ఎట్ హెూమ్ కార్యక్రమానికి జిల్లాఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, అడిషనల్ ఎస్పీ ఎన్. సూర్యచంద్రరావు, డిఎఫ్ఓ శుభకరణ్, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్,డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, డిఆర్ డిఎ పిడి ఆర్. విజయరాజు, ఆర్అండ్‌బిఎస్ఇజాన్ మోషే,జిల్లా వ్యవసాయశాఖ అధికారి హబీబ్ భాషా, ఉద్యానశాఖ డిడిఎస్.రామ్మోహన్, డిఇఓ


- తరువాయి 2లో..


# రాష్ట్రం,జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి

**– జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి డా.నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రం,జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దామని, రాష్ట్రాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళ్ళుతున్న పరిపాలన దక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండుట గొప్పవరం అని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. పాలకొల్లులో ఆదివారం తన కార్యాలయం వద్ద 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి.జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,పోలీసు వందనం స్వీకరించారు. బాల బాలికలు జాతీయ గీతాన్ని ఆలపించారు.పూజ్య బాపూజీ, డాక్టరు బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి,మంత్రి రామానాయుడు ఘన నివాళులర్పించారు. మంత్రి రామానాయుడు చిన్నారులకు స్వీట్లనుతినిపించి,అందరికీ పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో మన భారతదేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని, మన రాజ్యాంగానికి విలువలు మంచి గౌరవం ఉన్నాయన్నారు.మన భారతదేశ రాజ్యాంగానికి 75 వసంతాలు పూర్తయ్యాయని, డాక్టరు బి.ఆర్. అంబేద్కర్ ఆనాడు ముందు చూపుతో వ్రాశారన్నారు. సమాజంలో అందరూ సత్సమానంగా ఎదిగినప్పుడు, విద్యా,వైద్య సేవలను


- తరువాయి 2లో..

# నరసాపురంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





**నర్సాపురం,మేజర్‌న్యూస్** :పట్టణం,మండలంలోని పలుప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఆర్డీవో దాసిరాజు రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు దేశం కోసం చేసిన త్యాగాలను మరువకూడదని, వారి త్యాగాలను,ఆశయాలనుఅమలు చేసేందుకు యువత ముందుకు రావాలన్నారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాజరాజేశ్వరి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జీవీఎస్ రామ కృష్ణంరాజు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ఎం అంజయ్య, రుస్తుం బాధలోని ఐఎల్‌టిసిలో కన్వీనర్ కలవకలను నాగ తులసీరావ్, వివిధ పంచాయతీల్లో జరిగిన కార్యక్రమాల్లో కార్యదర్శులు పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, వీరభద్ర రావు, సురేష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కర్నూలు జిల్లా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ హత్యకు నిరసన



**ఇరగవరంమేజర్‌న్యూస్** : కర్నూల్ జిల్లాకు చెందిన ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్ దారుణహత్య అన్యామంటూ ఇరగవరం ఫీల్డ్ అసిస్టెంట్లు తీవ్రంగా ఖండించారు. ఆదివారం దీనిపై ఒక ప్రకటన విడుదల చేసారు. ఉపాధిహమి పథకం ప్రారంభమైన దగ్గరనుండి ఫీల్డ్ అసిస్టెంట్లు సేవలందిస్తున్న ప్రభుత్వం మా సేవను గుర్తించకపోవడం దారుణమన్నారు ప్రభుత్వం ఇస్తున్న చలిచాలని జీతాలుతో పనిచేస్తున్న ఉద్యోగభద్రత కల్పించడంలో విఫలమైందన్నారు.ఫీల్డ్ అసిస్టెంట్లు సుమారు 15 సంవత్సరాలనుండి పనిచేస్తూన్న మాపై ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు విమర్శించడం సరికాదని అన్నారు. పార్టీ మారితే ఫీల్డ్ అసిస్టెంట్ మా పార్టీ కాదంటూ వారిని తొలగించడం తీవ్ర ఇబ్బందులు పెట్టడం మానుకోవాలని అన్నారు ఇది తీవ్రరూపం దాల్చి హత్యలు చేయడం, లైంగికదాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. దీనిపై రాష్టంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు స్పందించాలని కోరారు. కర్నూల్లో జరిగిన సంఘటలు జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు రక్షణ కల్పించాలని కోరారు.ఫీల్డ్ అసిస్టెంట్లు ఎదుర్కొంటున్న దాడులను, వీధింపులను వెంటనే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని తెలిపారు.

## శ్రీ వైఎన్ కళాశాలలో మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ



**నర్సాపురం,మేజర్‌న్యూస్** : గణతంత్ర దినోత్సవ వేడుకలు స్థానిక వైయన్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో శిక్షణ పొందిన మహిళలకు కుట్టుమిషన్లు అందజేశారు.ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీ రఘు రామారావు పాల్గొని, జాతీయ పతాక ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ,76 వ గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నా, మన దేశం ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే ఉందని, కానీ, ఇటీవల కాలంలో మన దేశం అగ్ర దేశాలలో ఒకటిగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ సి. సత్యనారాయణ రావు, ఇంటర్మీడియట్ కళాశాల కరస్పాండెంట్ డా.అందే సతీష్, గవర్నింగ్ బాడీ సభ్యులు చేగొండి సత్యనారాయణ మూర్తి, రెడ్డప్ప ధవేజి, డా.వర్మ, కోటిపల్లి వేంకటేశ్వర రావు, ఆర్ వి సుబ్బారావు, ప్రిన్సిపల్ డా.చింతపల్లి కనక రావు, పి.జి.డైరెక్టర్ డా.ఎన్. చింతారావు, డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం,అధ్యాపక అధ్యాపకేతర ఇబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్టం,జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి

మొదటిపేజి తరువాయి

సంపూర్ణంగా పొంది,పేదరికం నుంచి విముక్తి పొందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అనిమంత్రి పేర్కొన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి స్థిరమైన అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పర్యా వరణహిత పర్యాటక రంగాన్ని అభివృద్ధిచేస్తామని వివరిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు అంగర రామోహన్, నాయకులు గండేటి వెంకటేశ్వర రావు,పెచ్చేట్టి బాబు,ఉన్నమట్ల కబర్ధి,బోణం చినబాబు,కోడివిజయభాస్కర్,ధనాని సూర్య ప్రకాష్,మామిడిశెట్టి పెద్దిరాజు, గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు,బొప్పన హరి కిషోర్,బందెల భాస్కరరావు, పెనుమత్స రామ భద్రిరాజు,కడలి గోపాలరావు,పీతల శ్రీనివాసు, టిడిపి,బిజెపి, జనసేన నాయకులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికారులలో జోష్ నింపిన 'హై టీ' కార్యక్రమం

మొదటిపేజి తరువాయి

వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ పిడి పి. శారద,పశు సంవర్ధక శాఖ జేడీ గోవిందరాజులు, విభిన్న ప్రతిభావంతులు సంక్షేమశాఖ ఎడి రామ్‌కుమార్, ఎపిఎంఐపి పిడి రవికుమార్, పరిశ్రమలకేంద్రం జిల్లాఅధికారి సుబ్రహ్మణ్యేశ్వరరావు, రీజనల్ విజులెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్ వి. శ్రీరామ్ బాబు, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, సెరికల్చర్ డిడిడి వాణి,జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజరు వి. శ్రీలక్ష్మి, జెడ్పి సిఇఓ కె. ఎస్.ఎస్. సుబ్బారావు, సెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.దేవికాదేవి,డ్వామాపిడి కె.వి.సుబ్బారావు, ఎల్డిఎం డి.నీలాద్రి, జిల్లా ఉధ్యానశాఖ అధికారి ఎస్. రామ్మోహన్, జిల్లా గృహనిర్మాణ అధికారి జి.సత్యనారాయణ, పంచాయితీరాజ్ ఇఇ ఎంవి రమణమూర్తి, సెట్ వెల్ సీఈవో ప్రభాకర్,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఏస్.కృపవరం, డిపీవో కె.అనురాధ,డిఇఓ వెంకట లక్ష్మమ్మ,జిల్లా ఉన్నతాధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వహించిన సంగీత,నృత్య కార్యక్రమాలు ప్రదర్శించబడ్డాయి. జిల్లా అధికారులు సరదాగా, ఎంతో ఉత్సాహంతో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని అధికారులందరూ ఎంతో ఆనందంగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. చల్లని సాయంత్రం జరిగిన కార్యక్రమం ఆద్యంతం అధికారులలో జోష్ నింపింది.అనంతరం సాసుత్ కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులకు బహుమతులను అందించారు.

## పలువురు మండల అధికారులకు అవార్డులు



**పెనుమంట్ర, మేజర్‌న్యూస్** : పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అధికారులకు ఉత్తమ అవార్డులు కలెక్టర్ సి.నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి చే ఇవ్వడం జరిగింది, పశ్చిమగోదావరి జిల్లా గ్రామ రెవెన్యూ అధికారులకుసంబంధించి పశ్చిమగోదావరి జిల్లా అత్తిలి మండలం పాలి గ్రామంలో విఆర్ఓగా సేవలు అందిస్తున్న భూపతి రాజు రవీంద్ర రాజుకు ఉత్తమ విఆర్ఓగా అవార్డు అందుకున్నారు.

ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న అత్తిలి మండలం పాలి విఆర్ఓ, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం.జిల్లా, రాష్ట్ర అధ్యక్షులు, భూపతి రాజు రవీంద్రరాజు మాట్లాడుతూ రైతులకు, ప్రజలకు నీతి, నిజాయితీగా 16 సంవత్సరాలుగాగ్రామ రెవెన్యూ అధికారిగా సేవలందిస్తున్న నన్ను గుర్తించి ఈరోజు జిల్లా ఉత్తమ విఆర్ఓగా అవార్డు అందజేసిన జిల్లా కలెక్టర్ సి.నాగరాణికి జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డికి, డిఆర్ఓ వెంకటేశ్వర్లుకి, తాడేపల్లిగూడెం ఆర్డిఓకి, అత్తిలి మండల తాహసిల్దార్ దసక వంశీకి కృతజ్ఞతలు అన్నారు.

## స్వరాజ్య యజ్ఞంలో ప్రాణాలర్పించిన త్యాగధనులకు నివాళులు

మొదటిపేజి తరువాయి

స్మరించుకుంటూ ఈ సందర్బంగా వారందరికీ నివాళులర్పిస్తున్నాను. ఈ జాతీయ పర్వదినాన మన ప్రభుత్వం ద్వారా మన జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు మీ ముందు ఉంచేందుకు సంతోషిస్తున్నాను. అందరికి అందుబాటులో సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన సాగిస్తుంది అనడంలో సందేహం లేదు.

**-సాంస్కృతిక కార్యక్రమాల,శకటాలప్రదర్శన-**సాంస్కృతిక కార్యక్రమాల, శకటాల ప్రదర్శనను తిలకించి, ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, శాసనసభ్యులు, రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ పులపర్తి రామాంజనేయులు, శాసన మండలి సభ్యులు బొర్రా గోపి మూర్తి,జిల్లా రెవిన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు, జిల్లా ఏఎస్పి వి.భీమారావు,ఏపి కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కునాదిరాజు మురళీ కృష్ణంరాజు, కెఆర్ఆర్‌సి డిప్యూటీ కలెక్టరు బి.శివనారాయణ రెడ్డి, ఆర్డీవోలు కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, దాసిరాజు, డిఎస్పీలు ఆర్.జి. జయసూర్య, డా.జి.శ్రీ వేద,స్వాతంత్రసమరయోధులకుటుంబ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పట్టణ ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సందేశమిస్తూ భారతదేశ గణతంత్రందేశంగా ఆవిర్భవించి 76వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగాజిల్లా ప్రజలందరికీ హృదయ పూర్వక గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడానికి అహర్నిశలు కృషి చేస్తున్న, జిల్లా జాయింట్ కలెక్టరు, జిల్లా అధికారులు,సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాలో శాంతిభద్రతలు పరిరక్షణకు అవిశ్రాంతంగా శ్రమిస్తున్న జిల్లా ఎస్పీ, పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి నిరంతరం తమ సహాయ సహకారాలను అందిస్తున్న ప్రజాప్రతినిధులు, బ్యాంకర్లు,స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు, కృతజ్ఞతలు తెలిపారు. 76వ గణతంత్ర దినోత్సవ శుభ తరుణంలో జిల్లా,రాష్ట్ర,దేశ ప్రగతికి ప్రజలందరం పునరంకితం కావాలని జిల్లా కలెక్టర్ కోరారు.

## స్వర్ణాంధ్ర 2047 లక్ష్యాలను సాధించే దిశగా కృషి

మొదటిపేజి తరువాయి

రుణాలుగా అందించామని,పిఎం కిసాన్ పథకం కింద లక్షా 30 వేల 359 మంది రైతులకు 27 కోట్ల రూపాయలను అందించామన్నారు .కౌలు రైతుల సంక్షేమంలో భాగంగా 75 వేల 560 మంది కౌలు రైతులకు పంట సాగుదారుల హక్కు పత్రాలు జారీచేస్తున్నామని, 143 కోట్ల రూపాయలు రుణాలుగా అందించామన్నారు.ఖరీఫ్‌లో 228 రైతు సేవకేంద్రాలు ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 41 వేల 856 మంది రైతుల నుండి 3లక్షల 32 వేల 337 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి 765 కోట్ల 35 లక్షల రూపాయలను ధాన్యం సేకరించిన 24గంటలలోగా నేరుగా రైతుల ఖాతాలకు జమచేసి, రాష్ట్రంలో ముందుస్థానంలో ఉన్నామన్నారు. 30 కోట్ల రూపాయలతో నూజివీడు మార్కెట్ యార్డ్ ను అభివృద్ధి చేయనున్నామన్నారు.పోలవరం ప్రాజెక్ట్ డయాఫ్రమ్ వాల్ పనులు ప్రారంభమయ్యాయని, ప్రాజెక్ట్ నిర్మాణానికి భూములు అందించిన నిర్వాసితులకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే 789 కోట్ల రూపాయలు నిర్వాసితుల ఖాతాలకు జమచేసిందని,అర్హులైన ప్రతీ ఒక్కరికి ఆర్అండ్ఆర్ ప్యాకేజిని అమలు చేస్తామన్నారు.జిల్లాను పారిశ్రామికంగా కూడా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ద్వారకాతిరుమలలో పైలట్ ప్రాజెక్టుగా 750 కిలోవాట్ల సామర్థ్యంగల సోలార్ పార్క్‌ను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదిస్తున్నామన్నారు. జిల్లాను అభివృద్ధి పథంలో నిలిపేందుకు సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.పి.ఎస్.కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,డి ఎఫ్.ఓ శుభకరణ్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, డా.కామినేని శ్రీనివాస్,పత్సమట్ల ధర్మరాజు,నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్ రాజ్, అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు,జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రచనలో డా.అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిది






### - ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు

**పెనుగొండ,మేజర్‌న్యూస్:** ఎస్వికెపి అండ్ డాక్టర్ కెఎస్ రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్ ఎన్ ఎస్ఎస్, ఎస్‌సిసి, క్రీడా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రిన్సిపాల్ డాక్టర్ వైవివి అప్పారావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశంగణతంత్రదేశంగా రూపుదిద్దుకోవడానికి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషిచాలా అభినందనీయమనీ ,స్వతంత్ర పోరాట సమరంలో దేశంకోసం ప్రాణాలను అర్పించిన నాయకులను గుర్తుచేశారు.అనంతరం కళాశాల అధ్యక్షులు తాడి నాగిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు,అధ్యాపకులు అన్నిరంగాలలో అభివృద్ధి సాధించి కళాశాలను ముందుకు నడిపించాలని కోరారు కోశాధికారి ఉద్దగిరిలవ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ మహనీయుడనీ,నిస్వార్థ నాయకుడని, దేశప్రయోజనానికే జీవితంఅంకితంచేశారని కొనియాడారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు ప్రసంగిస్తూ ఒక దేశం అభివృద్ధి సాధించాలంటే ఆదేశ ప్రజల స్థితిగతుల మీద ఆధార పడుతుందని భారత దేశం సామాజికంగా అభివృద్ధి చెందాలని దృపడంతో అనేక దేశాలరాజ్యాంగాలను పరిశీలించి ప్రపంచంలో అతిపెద్ద లిఖిత రాజ్యాంగం అంబేద్కర్ వ్రాసారని, దేశ ప్రజలు, విద్యార్థినీ విద్యార్థులు అవకాశాలను ఉపయోగించుకుని ముందుకు నడవాలని కోరారు.

అనంతరం ఎంసీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుమారి కావ్య గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యత తెలియ చేసింది.తర్వాత పరిశోధన పేపర్లకు సి.ఎస్.ఆనంద్ కుమార్( ఫిజిక్స్),డాక్టర్ కె.లక్ష్మీకాంతమ్మ (జువాలజీ), కే.సురేష్ బాబు(తెలుగు), సుబ్బారావు (తెలుగు)లను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు. అనంతరం గత ఏడాది వివిధ విభాగాలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ పెన్మత్స వెంకట సుబ్రమణ్యం రాజు,ఉపాధ్యక్షులు నూలి లక్ష్మణస్వామి, గ్రంధి లక్ష్మీనారాయణ, పిల్లి మోహన్రావు, కొల్లిపర సుబ్రమణ్యం ,సూపరిం టెండెంట్ సంకురాత్రి సూర్యనారాయణ, డాక్టర్ ఐ.సాయి ప్రసాద్, కె.కవిత కుమారి, ఎన్సిసి అధికారి డాక్టర్ కె.చిరంజీవి ,జి.శ్రీనివాస్, ఎన్.ఎస్.ఎస్ అధికారులు తానేటి దివాకర్ ,ఆర్.ఎన్ శ్రీనివాస్,పి.మీరయ్య,క్రీడాధిపతి డాక్టర్ బేతిరెడ్డి బాపిరెడ్డి ,కళాశాల అధ్యాపక అధ్యాపకేతర, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## ముదినేపల్లిలో రెపరెపలాడినన మువ్వన్నెల జెండా



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన ముదినేపల్లిలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రిపబ్లిక్ డేను మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, ఎంపీడీవో వై రామకృష్ణ ,ఎంఈఓ కే నరేష్ కుమార్ , రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ జెఎస్ సుభాని ,పోలీస్ స్టేషన్లో ఎస్సై వి ఎస్ వీరభద్రరావు, పాఠశాలల్లో, వివిధ ప్రభుత్వ కార్యాలయం వద్ద జాతీయ జెండాలు ఆవిష్కరించి స్వీట్లు పంచారు.

## పరివర్తన్ పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఏలూరు,మేజర్‌స్యూస్:** స్థానిక దొండపాడు నందు గల పరివర్తన్ దివ్యాంగుల పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు గణంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విభిన్న ప్రతిభావంతులు ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచలకులు బి.రామ్ కుమార్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ముందుగా బి.రామ్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేసి బధిర విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులమనే భావన వీడి సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్,ఫ్రూట్స్, అందచేజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి.శ్రీనివాస రెడ్డి ,పాఠశాల సిబ్బంది ,జిల్లా దివ్యాంగుల పునరాసకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెక్సాస్ స్టేట్ చెస్ ఛాంపియన్‌గా ద్వితీయ స్థానం సాధించిన తపన్ కుషల్



టెక్సాస్/ఏలూరు,జనవరి 26 : అమెరికాలో అండర్ 800 కేటగిరి 2025 టెక్సాస్ స్టేట్ రీజియన్ చెస్ ఛాంపియన్ షిప్ కోసం ఆదివారం హెూరా హెూరీ జరిగిన పోటీలో 5-4తో ఏలూరుకు చెందిన తపన్ కుషల్(చిన్నూ)ద్వితీయ స్థానం సాధించాడు. 2024లో డల్లాస్ సిటీ స్థాయిలో జరిగిన చేస్ టోర్నమెంట్ లో ప్రధమ స్థానంలో నిలచి 2024 చెస్ ట్రోఫీ సాధించిన తసన్ కుషల్ ఇప్పటి వరకూ స్థానికంగా ఫ్రిస్కో,దల్లాస్‌లో జరిగిన అనేక చెస్ పోటీలలో 4సార్లు విజేతగా నిలిచాడు. అయితే అతి పెద్ద రాష్ట్రమైన టెక్సాస్ లోజరిగిన రాష్ట్ర స్థాయి ఛాంపియన్ షిప్‌లో ద్వితీయ స్థానం సాధించటం విశేషం.తపన్ కుషల్ ఏలూరుకు చెంది,అమెరికా పౌరసత్వం పొందిన గాయత్రీదేవి పులి,క్రాంతికుమార్ దంపతుల కుమారుడు.

## గురజ వీఆర్ఓ కిషోర్‌కు ప్రతిభా పురస్కారం



ముదినేపల్లి,మేజర్‌న్యూస్ : రిపబ్లిక్‌డే సందర్భంగా వివిధ శాఖల్లో ఉద్యోగులుగా పనిచేస్తున్న వారికి ఉత్తమ ప్రతిభా పురస్కారాల్లో బాగంగా ముదినేపల్లి మండలం గురజ గ్రామ వీఆర్వో కాటూరి కిషోర్‌కు లభించింది. వీఆర్వోగా పనిచేస్తున్న కిషోర్ కు ప్రతిభా పురస్కారం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి నుండి అందుకున్నారు. కిషోర్‌ను రెవెన్యూ సిబ్బంది,వీఆర్వోలు అభినందించారు.

## ఎంపీ పుట్టా మహేష్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక శాంతినగర్‌లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బందితో కలిసి జిల్లా పరిషత్ విశ్రాంత సీఈఓ చిరువోలులంక కుమారస్వామి జాతీయ జెండాను ఆవిష్కరించి అభివాదం చేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు జాతీయ గీతాలు ఆలపించి దేశభక్తిని చాటి చెప్పారు. గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యతను వక్తలు వివరించారు. కార్యక్రమంలో నాయకులు నందిగం సీతారాం తిలక్ (బాబి),కాట్రు బాలకృష్ణ (బాలు),ఆలూరి రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఎలక్టోరల్ అధికారిగా పురస్కారం అందుకున్న తహశీల్దార్ చెల్లన్నదొర

కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : గడచిన 2024 ఎన్నికలకు సంబంధించి ఎన్నికల నిర్వహణ, ఓటర్ల నమోదుకు సంబంధించిన ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డులను 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఎన్నికల ప్రక్రియలో వివిధ స్థాయిల్లో ఎన్నికలు ప్రతిభావంతంగా నిర్వహించిన 92మంది వివిధశాఖల అధికారులను ఈఅవార్డులకు ప్రభుత్వం ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఈఆర్‌ఓలు, ఆర్.ఓలు, ఎఈఆర్‌ఓలు, పోలీస్ ఇనస్పెక్టర్లు, సబ్-ఇనస్పెక్టర్లు, బీఎల్‌ఓలు, సాంకేతిక సహాయ సిబ్బంది కూడా ఉన్నారు. పోలవరం అసెంబ్లీ నియోజకవర్గంలోని కొయ్యలగూడెం మండల తహశీల్దార్ కె.చెల్లన్నదొరకు కూడా ఎన్నికల ప్రాక్టీసెస్ (ఎఈఆర్‌ఓ) ఉత్తమ అధికారిగా అవార్డు లభించింది. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో శనివారం జరిగిన అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి తాహశీల్దార్ చెల్లన్నదొర ఈఅవార్డును స్వీకరించారు.ఈ సందర్భంగా మండలంలోని




వివిధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తాహశీల్దార్ కార్యాలయ ఉద్యోగులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న ఎస్ఐ సుధీర్



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ద్వారకాతిరుమల పోలీస్ స్టేషన్ పరిధిలో ఉత్తమ సేవలను గుర్తించి ఎస్సై సుధీర్ ను ఉత్తమ అవార్డుకు ఎంపిక చేశారు. గణతంత్ర వేడుకలు సందర్భముగా ఆదివారం ఏలూరు కలెక్టరేట్ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ వెట్రి సెల్వి నుండి ఎస్సై సుధీర్ అవార్డును అందుకున్నారు.

# ఏలూరులో కదంతొక్కిన రైతులు, కార్మికులు

**– కేంద్ర ప్రభుత్వ కార్మిక,రైతాంగ వ్యతిరేక విధానాలపై నిరసన ప్రదర్శన**




**ఏలూరు,మేజర్ న్యూస్:** కేంద్ర మోడీ ప్రభుత్వ రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలపై ఏలూరులో రైతులు, కార్మికులు కదంతొక్కారు. రిపబ్లిక్ డే సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా–కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా రైతు సంఘాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఆదివారం పాత బస్టాండ్ సెంటర్‌లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వసంత మహల్ సెంటర్ వరకు ప్రదర్శన చేపట్టారు. కార్మిక హక్కులు హరించే నాలుగు లేబర్‌కోడ్‌లురద్దు చేయాలని,వ్యవసాయ కార్పొరేటీకరణ విధానాలు ఆపాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి డి.ఎన్.వి.డి.ప్రసాద్,ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (అన్నే భవనం)రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (స్ఫూర్తి భవనం) రాష్ట్ర కార్యదర్శి డి.ప్రభాకర్,ఐ.ఎఫ్.టి.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, బికేఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె.బాషా, అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ ఎస్.కె.గౌస్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లానాయకులు రాజనాల రామ్మోహన రావు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస డాంగే, ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు తలారి ప్రకాష్, ఐఎఫ్టియు జిల్లా కన్వీనర్ ఎస్.రాజశేఖర్ తదితరులు మాట్లాడారు.దేశ రైతాంగానికి క్షమాపణ చెప్పి కేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేసిన మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తిరిగి అమలు చేసేందుకు,వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేసేందుకు రైతు మెడకు ఉరితాడులా వ్యవసాయ సాంకేతిక చట్టం, సహకార చట్టం వంటి కేంద్రం నూతన చట్టాలు తీసుకువస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానవతకు సహకారం అందజేయడం అభినందనీయం




భీమడోలు,మేజర్‌న్యూస్ : స్వచ్ఛంద సంస్థ మానవత భీమడోలు శాఖ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు దాతలు తమ వంతు సహకారాన్ని అందజేయడం అభినందనీయమని ఆసంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు రామిశెట్టి గంగాధర రావు, అప్పక రాంబాబు తెలిపారు.శాఖ నెలవారీ కార్యవర్గ సమావేశం పొలసానిపల్లిలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి శాఖ అధ్యక్షులు జి.సీతా రామాంజనేయులు, చైర్మన్ జి.నూకరాజు అధ్యక్షత వహించగా,ముఖ్యఅతిథిగా సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన పాల్గొన్నారు. కార్యక్రమంలో శాఖ చేపట్టనున్న వివిధ అంశాలపై చర్చించారు.

అనంతరంశాఖ తరపున శవాలను భద్ర పరిచేందుకు మూడవ శీతలీకరణ ఫ్రీజర్ కొనుగోలుకు తీర్మానించారు. దీనిపై స్పందించిన సర్పంచ్ తన అత్తమామలు సమీ మున్నీసా బేగం, కరీముల్లా పేర రూ.పదివేల విరాళాన్ని అందజేయనున్నట్టు ప్రకటించారు. ఆ తరువాత సంస్థ తరపున చికిత్స పొందుతున్న క్యాన్సర్ రోగికి చికిత్స నిమిత్తం రూ.మూడువేల ఆర్థిక సహాయాన్ని సర్పంచ్ అందజేశారు. కార్యక్రమంలో శాఖ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# వాడిగా వేడిగా జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**– నిధులు,వినియోగంపై ప్రశ్నించిన వైస్–ఎంపీపీ**



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్,** ప్రస్తుత మండల పరిషత్ ప్రజా ప్రతినిధుల ఎన్నికలు జరిగిన తరువాత, గత మూడున్నరేళ్లుగా జరిగిన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశాలలో ఎప్పుడూ చూడని విధంగా శనివారం నిర్వహించిన సమావేశం వాడిగా, వేడిగా జరిగింది. మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి గంగరాజు ప్రశ్నల నిలదీతతో వేడెక్కిన సమావేశం కన్నాపురం ఎంపీటీసీ సభ్యుడు ఎస్.ఎస్.బాజీ మద్దతుతో మరింత ఉత్కంఠతగా మారింది. ఎంపీడీఓ కె.కిరణ్ కుమార్ మధ్యలో కలగజేసుకుని కొంత సమాచారం చెప్పిన తరువాత, ముందుకు సాగింది. మధ్యాహ్నం 3 గం.లకు మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశానికి ఎంపీపీ గంజిమాల రామారావు అధ్యక్షత వహించారు. జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీలు గంగరాజు, మట్టా వనజాలక్ష్మి, డిప్యూటీ తాహశీల్దార్ లక్ష్మీకుమారి వేదికపై ఆశీనులయ్యారు. తొలుత ఎంపీడీఓ వివిధ శాఖల అధికారులతో మాట్లాడుతూ గత సమావేశం తరువాత గడిచిన మూడున్నరేళ్ళలో జరిగిన అభివృద్ధి పనులు గురించి మాత్రమే సమీక్ష జరుగుతుందని, ఆ వివరాలనే అధికారులు సమావేశంలో ప్రస్తావించాలని సూచించారు. కొన్ని శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన అభివృద్ధి నివేదికలను వివరించిన తరువాత మండల పరిషత్ ఉపాధ్యక్షుడు తుమ్మలపల్లి గంగరాజు మధ్యలో కలుగజేసుకుని సమీక్షకు కొంత విరామం ఇవ్వాలని, తాను చెప్పే అంశాలపై చర్చ జరగాలని అన్నారు. ఇక నుంచి అలా కాకుండా పక్కా ప్రణాళికతో వివిధ చర్చలు జరగాలని, అన్ని విషయాలు ఎంపీటీసీ సభ్యులకు సమావేశాల్లో వివరణ ఇవ్వాలని కోరారు. ఈ విషయమై మూడేళ్ల క్రితం ఎంపీపీ రామారావును, ఎంపీడీఓ కిరణ్ కుమార్ ను పూర్తి వివరాలు ఇవ్వాలని కోరామని గత మూడు నెలలుగా ఎంపీడీఓను వివరాల కోసం అడుగుతూనే ఉన్నామని అయినా ఇంత వరకూ ఏమీ చెప్పలేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలోనైనా ఈ విషయమై చర్చలు జరిపి, వివరాలు తెలియజేయాలని ఆయన కోరారు. దీనిపై ఎంపీడీఓ స్పందిస్తూ తాను గత అక్టోబరులో బదిలీపై వచ్చానని, రికార్డులు పరిశీలించి అన్ని వివరాలు క్రోడీకరించడంలో జాప్యం జరిగిందని, జాప్యానికి విచారిస్తున్నానని, ఆయన అన్నారు. గత మూడున్నరేళ్లుగా మండలంలో రూ.33.74కోట్లు వివిధ అభివృద్ధి పనులకు, ఆయా ఎంపీటీసీ సభ్యుల సూచనల మేరకు మంజూరు చేసి, ఖర్చు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ సందర్భరంగా కన్నాపురం ఎంపీటీసీ బాజీ కలగజేసుకుని, మాట్లాడుతూ అలా చెప్పడం కాదని, ఈ విషయమై చర్చించడానకి ఉపాధ్యక్షులు లేవనెత్తిన అంశాలపై చర్చించడానికి ప్రత్యేక మండల పరిషత్ సమావేశం నిర్వహించాలని, నెలలోగా ప్రత్యేక సమావేశం నిర్వహించడానకి అధికారులు నిర్ణయం తీసుకోవాలని కోరారు. అందుకు ఎంపీపీ ఆమోదించడంతో వివాదం సర్దుమణిగింది. సమావేశం చివరిలో ఎంపీపీ గంజిమాల రామారావు మాట్లాడుతూ ఎంపీపీగా తాను అన్ని పనులు సభ్యులకు చెప్పిన విధంగానే చేస్తున్నానని, నధులు కూడా వారి సూచనల మేరకే మంజూరవుతున్నాయని చెప్పారు. సమావేశం చివరన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవంను పురస్కరించుకుని సమావేశంలో ఫెక్సీలను ప్రదర్శించి, ప్రమాణం చేశారు. ఈ సమావేశం మూడు గంటల సేపు జరిగింది.

# భీమడోలు మండలంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు





**భీమడోలు,మేజర్‌న్యూస్:** మండలంలోని పలు ప్రాంతాలలో, ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాల్లో, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పద్మావతి దేవి ఆవిష్కరించగా, ముఖ్యఅతిథిగా జడ్పిటిసి సభ్యులు తుమ్మగుంట భవాని రంగా పాల్గొన్నారు.పొలసాని పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో సర్పంచ్ షేక్ రహీమా బేగం హసేన పాల్గొన్నారు. వివిధ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ పతాకాన్ని సర్పంచ్ ఆవిష్కరించారు. అంతకుముందు జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలను వేసిసత్కరించారు.కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులను తగు రీతిలో సత్కరించారు.

# మహాత్ముల ప్రాణ త్యాగ ఫలమే గణతంత్ర దినోత్సవం



**ఇరగవరం,మేజర్‌న్యూస్ :** ఎందరో మహాత్ముల ప్రాణ త్యాగఫలమే గణతంత్ర దినోత్సవం వేడుకగా జరుపుకుంటున్నామని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ అన్నారు.ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మాట్లాడారు. భారత స్వతంత్య్ర సాధనలో ఎందరో మహానుభావులు త్యాగాలు చేశారని,ఇప్పుడు మనం, మనల్ని పాలించుకుంటున్నామంటే డాక్టర్ బి.ఆర్.అంబేత్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యపడిందని అన్నారు. మహాత్మాగాంధీ,అల్లూరి సీతారామరాజు, మొదలగు మహాత్ముల ప్రాణం త్యాగం నేడు స్వాతంత్యంగా బ్రతుకుతున్నామని అన్నారు. అనంతరం జాతీయ పతకాన్ని ఆవిష్కరించి త్యాగమూర్తులు నివాళులకు అర్పించారు. కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు, టీ.డి.పి. నాయకులు వేండ్ర నాగరాజేశ్వరరావు,ఈఓపిఆర్‌డి, మండల స్తాయి, గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అమలు చేయడంలో న్యాయవాదులు కృషి చేయాలి

**– ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి ఎం.సునీల్ కుమార్**



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి, ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి ఎం.సునీల్ కుమార్ జిల్లా కోర్టు ప్రాంగణము నందు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి,ఎనిమిదవ అదనపు జిల్లా జడ్జి ఎం సునీల్ కుమార్ మాట్లాడుతు మన పూర్వీకులు మనకు ఇచ్చిన అనుభవాలను ఉపయోగించుకుంటూ రాబోయే తరాలకు ఆదర్శంగా నిలిచేలా ఉద్యోగస్తులు పనిచేయాలని,అలాగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేయడంలో న్యాయవాదులు విశేష కృషి చేయాలని,తద్వారా సమాజం అభివృద్ధి వైపు నడుస్తుందని సూచించారు. ప్రతి వ్యక్తి సొంత లాభాన్ని కొంత త్యాగం చేసి సమాజాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో రెండవ అదనపు జిల్లా జడ్జి పి.మంగాకుమారి,ఐదవ అదనపు జిల్లా జడ్జి జి.రాజేశ్వరి, ఫోక్సో స్పెషల్ కోర్టు జడ్జి ఎస్.ఉమా సునంద ఇతర న్యాయమూర్తులు, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ,ఏ.పీ.పీ కోనే సీతారామారావు, ప్రభుత్వ న్యాయవాది బి.జె.రెడ్డి ఇతర న్యాయవాదులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలోనే యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు

**– అధ్యాపక వృత్తి నాకు చాలా ఇష్టం,10 సంవత్సరాలు అధ్యాపకునిగా పనిచేసాను**

**– రాష్ట్ర జలవనరులు శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు**



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే డీఎస్సీ నోటిఫికేషన్‌పై ముఖ్యమంత్రి చంద్రబాబు తొలి సంతకం చేసి నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధ్యాయ ఉద్యోగాలు కల్పించే దిశగా నిర్ణయం తీసుకున్నారని రాష్ట్ర జల వనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే డిఎస్‌సిలో మంచిఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషిచేయాలని, నిరుద్యోగ యువత ఉపాధ్యాయ పోస్టుసాధించడమే లక్ష్యంగా ఇష్టపడి చదవాలన్నారు. ఆదివారం స్థానిక బిఆర్‌ఎంవి ఉన్నత పాఠశాలలో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంత్రి నిమ్మల రామానాయుడు తలపెట్టిన డీఎస్సీ ఉచిత కోచింగు సెంటరును మంత్రి రామానాయుడు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక బి.ఆర్.ఎం.వి మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అంటే నాకు ఎంతో ఇష్టమని, నరసాపురం వైయన్ కళాశాలలో 10 ఏళ్లు అధ్యాపకునిగా పని చేశానని అన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా అనేక మంచి కార్యక్రమాలను ధర్మారావు ఫౌండేషన్ ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. పాలకొల్లు నియోజకవర్గంలో సుమారు 100 నుండి 150 మంది వరకు దరఖాస్తులు వస్తాయని భావించామని కాని 650 పైగా ధరఖాస్తులు వచ్చాయని మంత్రి తెలిపారు. అవనిగడ్డ ప్రగతి కోచింగు సెంటరు దిగ్గజాలను గెస్టు క్లాసులలో భాగస్వాములు చేస్తున్నామన్నారు. పురపాలక సంఘం కమీషనరు బి.విజయ సారథి,మండల విద్యాశాఖ అధికారులు, అవనిగడ్డ ప్రగతి కొచింగ్ సెంటరు చైర్మన్ పూర్ణ చంద్రరావు,ఉచిత శిక్షణ కమిటీ ప్రిన్సిపాల్ సి.హెచ్.యస్.నాగలింగేశ్వర రావు, కన్వీనరు దీప్తి అప్పారావు, కోఆర్డినేటరు యు.బంగారుబాబు, బొక్కా రమాకాంత్,రావూరి విజయ్ కుమార్, నాయకులు గండేటి వెంకటేశ్వర రావు,పెచ్చేట్టి బాబు, ఉన్నమట్ల కబర్ధి,బోణం చినబాబు,కోడి విజయభాస్కర్,మామిడిశెట్టి పెద్దిరాజు,బొప్పన హరి కిషోర్, బందెల భాస్కరరావు,అన్నాబత్తుల దుర్గా భాస్కరరావు,పీతల శ్రీనివాసు, మెడిశెట్టి కేశవ,మల్లంపల్లి పకీరుబాబు, జగ్గురోతు రాంబాబు, వట్టం గణేష్,టిడిపి, బిజెపి,జనసేన నాయకులు, డీఎస్సీ కోచింగు నిరుద్యోగ యువత, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సాహిత్య మండలిలో ఘనంగా గణతంత్ర వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** స్థానిక రామకృష్ణా పురం ,సాహిత్య మండలి,శ్రీ పుల్లాభొట్ల శ్రీరామ మూర్తి ప్రాంగణంలో నూత నంగా ఏర్పాటు చేసిన శాశ్వత జెండా స్థూపంను సంస్థ ఉపాధ్యక్షులు కె.వి సత్యనారా యణ ఆవిష్కరించి జాతీయ పతాకం ఎగురవేశారు. శేషారత్నం ఆలపించిన జాతీయ గీతంల అనంతరం గణతంత్ర దినోత్సవం ప్రాముక్షతను, దానిని కాపాడుకోవలసిన బాధ్యత నేటి యువత అందరిపై ఉందని కె.వి సత్యనారా యణ తెలిపారు. పెదపాటి రామకృష్ణ సత్యవాణి,రామ బాలాజీ,హమీద్, మున్నగు ప్రసంగి ంచారు.కార్యక్రమంలో వి.శ్రీనివాసరావు,జి.కాళిదాసు,పి.శ్రీరామ మూర్తి, కృష్ణ కుమారి,పద్మకుమరి, దేవరకొండ కృష్ణకుమార శాస్త్రి, పి.విజయకుమార్, వెంకట్రావు, మధుసూదన్,ఖజావలీ,రాజగోపాల్, విజయ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణతంత్ర దినోత్సవం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు జెండా ఆవిష్కరణ తర్వాత విద్యార్థులను ద్దేశించి ప్రసంగిస్తూ గణతంత్ర దేశంలో దేశం సాధించిన ప్రగతిని వివరించారు. విద్య,వైద్యం ,శాస్త్ర సాంకేతిక రంగాల్లో దేశం సాధించిన అభివృద్ధిని కొనియాడారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లోని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రాంబాబు, వివిధ విభాగాల అధ్యాపకులు కే అజయ్ కుమార్, కే రమేష్,ఎస్ పరమేశ,డాక్టర్ ఎం విజయ్ కుమార్,టీవీఎస్ పద్మావతి, ఎం.కృష్ణ చైతన్య,డాక్టర్ పిఆర్ కావ్య,టి వెంకట దుర్గాప్రసాద్,ఎస్ సుస్యలత తదితరులు పాల్గొన్నారు.

## సోమరాజుచెరువు పంచాయతీలో గణతంత్ర వేడుకలు



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం సోమరాజు చెరువు గ్రామ పంచాయతీ నందు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమము, గాంధీ, జీ , జ్యోతిరావు పూలె విగ్ర హముల ఆవిష్కరణ, శిలాఫలకం ఆవిష్కరణ కార్యక్రమం గ్రామ సర్పంచ్ దంపనబోయిన రూపావతి హరిబాబు చేతులమీదుగా నిర్వహించ డమైనది.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దేశ సమగ్రతను సమైక్యతను కాపాడుతూ దేశాభివృద్ధి కోసం పని చేస్తూ తమ తమ విధుల పట్ల నిబద్ధత కలిగి ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు డి.మోహన్ కృష్ణ, డి.నాగరాజు,ఎన్.సుబ్రహ్మణ్యం, ఎం.సత్యనారాయణ, పి.సత్య నారాయణ, గ్రామ పెద్దలు డి.రాంబాబు ,డి.వెంకటేశ్వరరావు, పి.భాస్కర్‌రావు, కె.మహేశ్వరరావు,కె. ఏడుకొం డలు, టి.నాగ రాజు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు భారతదేశానికి మార్గదర్శకాలు




మండవల్లి,మేజర్‌న్యూస్: భారత రాజ్యాంగం భారతదేశంలోని విభిన్నతను గౌర విస్తూనే దేశాన్ని ఏకంగా ఉంచుతుందని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ మండవల్లి అధ్యక్షుడు కె.శాంతరాజు,ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్.ఎస్.భాస్కరరావు,మండవల్లి గ్రామ సర్పంచ్ మెండార్ఘూన్సీ తదితరులు పేర్కొన్నారు. రాజ్యాంగం అమలు లోనికి వచ్చిన రోజు76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ బి.ఆర్.అం బేద్కర్ అసోసియేషన్ మండవల్లి వారి ఆధ్వర్యంలో మండవల్లి మెయిన్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజ్యాంగం గొప్పతనమును తెలియజేస్తూ,అంబేద్కర్ ఆశయాలు భారతదేశానికి మార్గదర్శకాలు, రాజ్యాంగాన్ని గడపగడపకూ అందించాలని ఫ్లె క్సీ బ్యానర్లను చేతపట్టి నినాదాలు చేస్తూ మండవల్లి లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి అత్యుత్తమమైన రాజ్యాంగాన్ని ర చించిన గొప్పజ్ఞాని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని పలువురు కొనియాడారు,ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు సర్వహక్కులు రాజ్యాంగం ద్వారా కల్పించి సమాజంలో ఉన్నతంగా జీవించడానికి దోహదపడ్డారన్నారు. సమాజంలో అందరికీ స్వేచ్ఛ,సమాన హక్కులు ఉండి అందరూ కలిసి సోదర భావంతో జీవించాలని బాబా సాహెబ్ రాజ్యాంగాన్నిరచించారన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ అసోసియేషన్ కార్యదర్శి కొండపల్లి రవి వర ప్రసాద్, గోరింక గాంధీ, మెండాసురేష్ బాబు.ఒట్టిప్రోలు సుధీర్,పళ్లెంసంతోష్, కొండపల్లి క్రాంతి,కొరపాటి సంజీవ్,చేవెళ్ల శ్రీను,కురిళ్ళ కృష్ణంరాజు తది తరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు పట్ల హర్షం



**కలిదిండి,మేజర్ న్యూస్,** నటరత్న నందమూరి బాలకృష్ణకు సినీ రాజకీయ వైద్యరంగాలలో చేసిన సేవలను గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ అవార్డు పరిగణించడం పట్ల కూటమి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అవార్డు కేటాయించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ109 చిత్రాలలో విభిన్నమైన పాత్రలు పోషించి తెలుగు ప్రజల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు కుమారుడిగా రాజకీయ రంగంలో ప్రవేశించి అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా వేలాదిమంది క్యాన్సర్ రోగులకు మెరుగైన చికిత్స అందిస్తూ తెలుగు ప్రజల మన్నలను పొందారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, అభివృద్ధి కమిటీ చైర్మన్ అంద్రాజు దుర్గారావు,ఎస్సీసెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు,కోకాతాతయ్య, తిరుమాని గోపాలకృష్ణ,నల్లమోతు వెంకటేశ్వరరావు, తిరుమల శెట్టి ఈశ్వర పరశురాముడు, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో ఆకట్టుకున్న వ్యాఖ్యాతలు

**– నరసింహం,నీలిమలను అభినందించిన జిల్లా కలెక్టర్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆర్.టి.సి పిఆర్ఓ కె.ఎల్.వి. నరసింహం, రామసింగవరం జెడ్పి హైస్కూల్ ఉపాధ్యాయురాలు జి.నీలిమ తమ వ్యాఖ్యానంతో అందరిని ఆకట్టుకున్నారు. మాట్లాడటం ఒక కళ..తమ వ్యాఖ్యానంతో కార్యక్రమాన్ని రక్తికట్టించి నలుగురిని మెప్పించడం ఆషామాషీ కాదు. అయితే ఏలూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్ లో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవం వేడుకల్లో నరసింహం,జి.నీలిమ గణతంత్ర దినోత్సవ ప్రాశస్యం గురించి, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ కార్యక్రమాలను,సాంస్కృతిక కార్యక్రమాలు, పోలీసు కవాతు, శకటాల ప్రదర్శనలకు సంబంధించి సందర్భానుసారంగా వ్యాఖ్యానం చేస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారు. ఈ సందర్భంగా నరసింహం,నీలిమ లకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## ఆఫీసర్స్ క్లబ్‌లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్:** 76వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆఫీసర్స్ క్లబ్‌లో ఆదివారం జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్యం కొరకు త్యాగాలు చేసిన మహాపురుషులకు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతోమంది త్యాగదనుల కృషి ఫలితముగా భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని తద్వారా రాజ్యాంగాన్ని రచించుకొని స్వేచ్ఛ స్వాతంత్ర్యం,ఆస్తి హక్కులను, వాక్ స్వాతంత్ర్యాన్ని కలిగి స్వపరిపాలన గావిస్తూ ప్రపంచ పటంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా వెల్లివిరిసిందన్నారు.

# గో కార్ట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో విశాఖ రఘు ఇంజనీరింగ్ కళాశాలకు ఓవరాల్ ఛాంపియన్





భీమవరం,మేజర్‌న్యూస్: భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నాలుగు రోజులు పాటు జరిగిన 'ఎస్ఆర్‌కేఆర్ గో-కార్ట్ ' చాంపియన్‌షిప్ పోటీలలో విశాఖపట్నంకు చెందిన రఘు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల టీం ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. ప్రథమ ద్వితీయ స్థానాలు కైవసం చేసుకుని జాతీయస్థాయి పోటీల్లో రికార్డ్ సృష్టించింది. ఈనెల 23 నుండి 26 వరకు జరిగిన గో-కార్ట్ ఛాంపియన్‌షిప్ పోటీలు ఆదివారంతో ముగిశాయి. ముగింపు సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవానికి ముఖ్య అతిథిగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెవి మురళీకృష్ణంరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ ప్రపంచ పారిశ్రామిక విప్లవానికి మెకానికల్ ఇంజనీరింగ్ చాలా అవసరమని ప్రతి ఒక్కరూ దీన్ని గుర్తించాలని ఆమె కోరారు. విద్యార్థులు సొంతంగా డిజైన్ చేసి సాహసోపేతంగా వాహనాన్ని నడిపి విజయాలు సాధించటం సాంకేతిక ప్రగతికి మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ఆత్మవిశ్వాసానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. విజేతలైన విద్యార్థులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. జాతీయ స్థాయి పోటీలు నిర్వహించి మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రోత్సహిస్తున్న కళాశాల యాజమాన్యాన్ని,యువ కార్యదర్శి సాగి రామకృష్ణ నిశాంత వర్మను ఆమె అభినందించారు. ఈ సందర్భంగా విజేతలకు ఆమె బహుమతులు అందజేశారు. ఓవరాల్ ఛాంపియన్ షిప్ ప్రథమ, ద్వితీయ స్థానాలు విశాఖపట్నం రఘు ఇంజనీరింగ్ కళాశాల సాధించగా,తృతీయ స్థానం భీమవరం ఎస్ఆర్‌కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ టీం సొంతం చేసుకున్నారు.

ఎక్సెలరేషన్‌లో ఫస్ట్,స్కిప్యాడ్‌లో ఫస్ట్ అండ్ సెకండ్,టైం టోటల్‌లో కూడా రఘు ఇంజనీరింగ్ కళాశాల ప్రథమ ద్వితీయ స్థానాల సొంతం చేసుకుంది.ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ నిశాంత వర్మ,డైరెక్టర్ డాక్టర్ ఎం.జగపతి రాజు,ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీ కృష్ణంరాజు,మెకానికల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ కె.సురేష్ బాబు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా జాతీయ స్థాయి ఛాంపియన్ షిప్ పోటీలకు ఎస్ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వేదికగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మెకానికల్ ఇంజనీరింగ్‌లో యువ అధ్యాపకులు కోఆర్డినేటర్ల గాను,నిర్వహణలోనూ గత మూడు నెలలుగా నిరంతరం శ్రమించి జాతీయ స్థాయి పోటీలు ప్రశాంతంగా నిర్వహించడంలో చేసిన కృషిని అభినందిస్తూ మెమెంటోళ్ళతో సత్కరించారు.

## బర్డ్స్ సంస్థ సెక్రటరీ కోటే ప్రకాష్ కుమార్‌కు ఉత్తమ జిల్లా పురస్కారం



మండవల్లి ,మేజర్ న్యూస్: జిల్లాస్థాయిలో బాల కార్మికుల విముక్తి కొరకు బాలల విద్య కొరకు బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా అందిస్తున్న సేవలకు గుర్తింపుగా సంస్థ సెక్రటరీ,ఏలూరు జిల్లా భైరవపట్టణం వాసి అయిన కోటే ప్రకాష్ కుమార్‌కి జిల్లా ఉత్తమ సేవా పథకాన్ని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ అందించారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లాలో జిల్లా స్థాయి ఉత్తమ సేవా అవార్డుల ప్రధానంలో భాగంగా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీశ, బర్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ సేవలను అభినందిస్తూ ఈ సంస్థ ద్వారా అందిస్తున్న సేవలను మరింత ప్రోత్సహించే విధంగా బర్డ్స్ సంస్థ సెక్రటరీ కోటి ప్రకాష్ కిఉత్తమ సేవా పథకంతో అభినందించారు. ఈ సందర్భంగా బర్డ్స్ సంస్థకు ఈ చక్కని అవకాశాన్ని ఇచ్చి సంస్థ ప్రోత్సహించి నందుకు జిల్లా కలెక్టర్‌కు బర్డ్స్ సంస్థ సెక్రటరీ కృతజ్ఞతలు తెలిపారు.

## బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు : 9 మద్యం సీసాల స్వాధీనం



పాలకొల్లు,మేజర్‌న్యూస్ : ప్రొహిబిషన్,ఎక్సైజ్ స్టేషన్ ఆది వారం నిర్వహించినదాడులలో పాలకొల్లు మండలం,పూలపల్లిలో జి సుబ్బారావు అను వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 9 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగింది.ఈదాడులలో ఎస్ఐలు పి.మహేష్, జి.రఘు , సిబ్బంది పాల్గొన్నారు. బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని పాలకొల్లు ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ మద్దాల శ్రీనివాస్ తెలియ చేశారు.

## మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో, పాఠశాలలో ఆదివారం76వ గణతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధి తోటపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచ్ ఆరేపల్లి పద్మ శ్రీనివాసరావు గాంధీ మహాత్ముని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆరేపల్లి మాట్లాడుతూ మన దేశం సర్వసత్తాక గణతంత్ర రాజ్యాంగా అవతరించిన రోజు జనవరి 26 అని,75 ఏళ్లుగా రాజ్యాంగం మన దేశానికి సమగ్ర దిశానిర్దేశం చేస్తోందని, రాజ్యాంగ స్ఫూర్తిని శాశ్వతంగా వర్ధిల్లేలా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.మన దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల స్ఫూర్తిని రాజ్యాంగాన్ని రచించి మన దేశం గణతంత్ర రాజ్యాంగా అవతరించేందుకు తమ జ్ఞాన సంపదను ధారపోసిన మేధావుల ఆదర్శాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాచార-శాఖ సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు



ఏలూరు,మేజర్ న్యూస్: విధులలో ఉత్తమ సేవలందించిన సమాచార శాఖ సిబ్బందికి జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ప్రశంసా పత్రాలు అందించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జిల్లా సమాచార. పౌర సంబంధాల శాఖ ఏలూరు కార్యాలయంలో ఆడియో విజువల్ సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్.రాంబాబు,టెక్నికల్ సభార్డినేట్ ఎస్.గంగాధర్, ఫోటోగ్రాఫర్ పి.సాగర్ ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. సిహెచ్. రాంబాబు,ఎస్. గంగాధర్, పి .సాగర్ లను కార్యాలయ సిబ్బంది అభినందించారు.

### అంగన్వాడికి జనసేన నేత రావూరి కుర్చీలు బహూకరణ



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్: మండలంలోని కొప్పర్రు పంచాయతీ బద్దా వారి పేట అంగన్వాడి స్కూల్‌కు జనసేన నాయ కులు రావూరి సురేష్ కుమార్ కుర్చీలు బహూకరించారు. ఆదివారం జరిగినఈ కార్యక్రమం సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ నల్లి వరలక్ష్మి అధ్యక్షత వహించారు. సభలో సురేష్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీకి అవసరమైన వసతులు సమకూర్చేందుకు ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తో మాట్లాడి సమకూర్చే ఏర్పాట్లు చేస్తానన్నారు. తన వంతుగా కుర్చీలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పత్తి లక్ష్మీ సంపూర్ణ,విద్యా కమిటీ చైర్మన్ పోలిశెట్టి కొండ, తిరుమణి నాగరాజు, నల్లి జేమ్స్ తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలి





- ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : అన్ని దేశాలు భారత దేశ రాజ్యాంగం వైపు చూసే విధంగా రాజ్యాంగం రూపుదిద్దిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరు కృషి చేయాలని తాడేపల్లిగూడెం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కార్యాలయం,మండల పరిషత్ కార్యాలయం, తదితర కార్యాలయాల్లో ఆయన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఎంతోమంది త్యాగ ధనుల ప్రాణం త్యాగాల ఫలితంగా వచ్చిన స్వాతంత్ర్యాన్ని సద్వినియోగం చేసుకునే దిశలో 1950 జనవరి 26వ తేదీ భారతదేశ రాజ్యాంగం అమలు మొదలైంది అన్నారు. ఈ సందర్భంగా మాజీ సైనికులను ఉత్తమ ఉద్యోగ పురస్కారాల ను పలువురికి అందించారు.

మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ గీతాలాపన చేసిన విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం ఆర్డిఓ కౌసర్‌భనో,ఎమ్మార్వో ఎం.సునీల్ కుమార్, కమిషనర్ బి.ఏసుబాబు, వర్తనపల్లి కాశి,అడబాల నారాయణ మూర్తి, పైబోయిన వెంకటరామయ్య, మైలవరపు రాజేంద్రప్రసాద్, గుండుమోగుల సురేష్,మద్దాల మణికుమార్,చాపల రమేష్,అడబాల మురళి,బైన పాలపు ముఖేష్,అడ్డగర్ల సూరి,దాగరపు నాగు,మర్పాక చిట్టి, సంధకరమన తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ శ్రావణ్‌కు ప్రతిభా పురస్కారం



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెంకు చెందిన కానిస్టేబుల్ శ్రావణ్ విధి నిర్వహణలో అత్యంత ప్రతిభ కనబరిచినందుకు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ నాగరాణి, జిల్లా ఎస్పీ నయీం అస్మి,జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి ప్రతిభ పురస్కారం తీసుకున్నారు.

# అధికారుల హెచ్చరికల నేపథ్యంలో హొటళ్లు,బజ్జీలు బళ్ళు వ్యాపారుల సమావేశం






**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం పట్టణంలోని సెలక్షన్ గ్రాండ్‌లో హెూటల్స్ అండ్ ఫుడ్ అసోసియేషన్ విస్తృత సమావేశం.భారీగా హాజరైన చిరు వ్యాపారులు. హెూటల్స్, రెస్టారెంట్లు, స్వీట్ హెూమ్ లు, కర్రీ పాయింట్లు, బజ్జీలు బళ్ళు, తోపుడు బండ్లు, టీ హెూటల్స్, ఇలా భారీగా హాజరైన ఆహార వ్యాపారస్తులు. ఫిబ్రవరి 1నుంచి ఫుడ్ సేఫ్టీ దాడులు హెచ్చరికలతో పెద్ద వ్యాపారస్తులు గురించి మాట్లాడుకుంటారా మా గురించి మాట్లాడరా అంటూ బజ్జీలు బళ్ళు వ్యాపారస్తులు ఆందోళన చేశారు. ముందుగా అసోసియేషన్ గౌరవాధ్యక్షులు పైబోయిన రఘు అధ్యక్ష స్థానంలో రానున్న రోజుల్లో హెూటల్ విధివిధానాలపై మాట్లాడారు. టేస్టింగ్ సాల్టు, రంగుల వినియోగం, ప్లాస్టిక్ వస్తువుల వినియోగాలపై ప్రభుత్వ నిషేధించిన కారణంగా ప్రతి ఒక్కరిని వినియోగించవద్దని సూచించారు. ఫిబ్రవరి మొదటి వారం నుండి అధికారుల పర్యవేక్షణ ఎక్కువగా ఉంటుంది కాబట్టి తగిన రీతిగా జాగ్రత్తలు తీసుకోవాలని తోటి వ్యాపారస్తులకు సూచించారు. రానున్న కాలంలో ఎంఆర్ఓ, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు వారి సిబ్బంది పర్యవేక్షణ ఎక్కువగా ఉంటుంది కాబట్టి పరిస్థితులు కనుగొనంగా మార్పు రావాలని సూచించారు. చివరిలో పెద్ద వ్యాపారస్తులు గురించి మాట్లాడుకుంటారా మా గురించి మాట్లాడరా అంటూ బజ్జీల బండ్లు వ్యాపారస్తులు నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాము స్వీట్స్, తాతారావు స్వీట్స్, సామ్రాట్ ఉడిపి హెూటల్ తదితర వ్యాపారస్తుల అధినేతలో నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జాగృతి పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కైకలూరు,మేజర్‌న్యూస్:** రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకలను జాగృతి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. 200 సంవత్సరాల పాటు బ్రిటిష్ వారి పరిపాలనలో మునిగిన భారతదేశం అప్పటివరకు బ్రిటిష్ రాజ్యాంగం ప్రకారం జరిగేది. స్వాతంత్రం అనంతరం 1950 జనవరి 26న రాజ్యాంగం ఏర్పడి గణతంత్ర దేశంగా తయారయిందని, విద్యార్థులకు ఉపాధ్యాయులు తెలియజేశారు. ముందుగా పాఠశాల ప్రిన్సిపాల్ పానేం జయ కిషోర్ బాబు, డైరెక్టర్ పానేం కిరణ్ త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి మహనీయులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి రాజ్యాంగం తయారు చేసేందుకు ఎంతోమంది మేధావులు ఎన్నో రాజ్యాంగాలను పరిశీలించి,ఆ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు ప్రపంచంలోని పెద్ద లిఖిత పూర్వకంగా రాజ్యాంగా రూపొందించారని అన్నారు.

## కలెక్టర్ చే ప్రశంసా పత్రం అందుకున్న పెనుగొండ తహసీల్దార్



**పెనుగొండ, మేజర్‌న్యూస్ :** గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ నాగరాణి చేతుల మీదుగా పెనుగొండ తహసీల్దార్ జి.అనిత కుమారి ఆదివారం ప్రశంసాపత్రం అందుకున్నారు.అనిత కుమారి వృత్తి ధర్మంలో భాగంగా అందించిన సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఆమెను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మార్వో అనిత కుమారి మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ ప్రజలకు సేవలందిస్తానన్నారు.

## కొయ్యలగూడెంలో రిపబ్లిక్ డే వేడుకలు



కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ : భారత 76వ గణతంత్ర దినోత్సవరం సందర్భంగా ఆదివారం కొయ్యలగూడెంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈఓఆర్డీ సతీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమాల రామారావు, స్థానిక ఎంపీటీసీ సభ్యులు, అధికారు, కార్యాలయ సిబ్బంది, పాఠశాలల బాలబాలికలు పాల్గొన్నారు. మండల తాహశీల్దార్ కార్యాలయం వద్ద తాహశీల్దార్ కె.చెల్లన్నదొర జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ లక్ష్మీకుమారి, ఆర్ఐ దీప్తిక, కార్యాలయ ఉద్యోగులు, పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద సబ్-ఇనస్పెక్టర్ చంద్రశేఖర్ సిబ్బంది సమక్షంలో జాతీయ జెండా ఎగురవేశారు. పంచాయతీరాజ్ సబ్-డివిజన్ కార్యాలయం వద్ద ఎ.ఈ. సురేష్ జెండా ఎగురవేశారు. స్థానిక పరింపూడి పంచాయతీ కార్యాలయం వద్ద కార్యదర్శి కె.సురేష్ జెండా ఎగురవేయగా,సర్పంచ్ ముప్పిడి విజయకుమారి, వార్డు సభ్యులు పాల్గొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల,బాలుర ఉన్నత పాఠశాల, బాలికోన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల వద్ద, బీజేపి కార్యాలయం వద్ద నాయకులు,మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యాలయాలు, పాఠశాలల వద్ద సంబంధింత అధికారులు జెండా ఆవిష్కరణ చేశారు.

# మాంటిస్సోరి స్కూల్,జూ.కాలేజీలో గణతంత్ర,స్పోర్ట్స్ డే వేడుకలు



పాలకొల్లు,మేజర్‌న్యూస్: పాలకొల్లుమాంటిస్సోరి స్కూల్,జూనియర్ కాలేజీ ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవం, వార్షిక క్రీడా ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అతిథుల సమక్షంలో వేడుకలు మరింత ప్రత్యేకత సంతరించుకున్నాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, “మన దేశం మనకు ఎన్నో హక్కులు ఇచ్చినట్లే, కొన్ని బాధ్యతలు కూడా అప్పగించిందన్నారు. మనం సగర్వంగా మన గణతంత్ర రాజ్యంలో భాగస్వామ్యులమవడం అనేది గొప్ప విషయం అని తెలియచేసారు. విద్యార్థులు విద్యతో పాటు సమాజం అభివృద్ధికి పాటుపడాలి,దేశం కోసం 'సేవచేయాలి' అని పిలుపునిచ్చారు.

వార్షిక క్రీడా ఉత్సవాలలో భాగంగా విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించ బడ్డాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ప్రధాన పోటీల్లో రన్నింగ్ రేస్ ,బేలన్స్ ది ప్లేట్ ,లెమన్ అండ్ స్పూన్ ,స్కిప్పింగ్ ఖోఖో, బాల్ పాసింగ్, కబడ్డీ వంటి క్రీడలలో విద్యార్థులు విజేతలుగా నిలిచారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, పతకాలు, ప్రశంసాపత్రాలు ముఖ్యఅతిథులచే అందించారు.

# మండలంలోని గ్రామాల్లో గంజాయి, నాటుసారా పరవళ్లు

**- మహిళా ప్రజాప్రతినిధుల ఆందోళన**

**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్ :** కొయ్యలగూడెం మండలంలోని కొన్ని గ్రామాల్లో నాటుసార, మరికొన్ని గ్రామాల్లో గంజాయి పరవళ్లు తొక్కుతుందని మండలంలోని కొన్ని గ్రామాల మహిళా ప్రజాప్రతినిధులు శనివారం జరిగిన మండల ప్రజా పరిషత్ సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. యర్రంపేట గ్రామంలో విచ్చల విడిగా నాటుసారా తయారీ, అమ్మకాలు జరుగుతున్నాయని, యువత సారాతాగి విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఒక ప్రజా ప్రతినిధి సమావేశంలో చెప్పారు. అలాగే కన్నాపురం గ్రామంలో గంజాయి వినియోగం విచ్చల విడిగా సాగుతుందని, యువత గంజాయికి బానిసలై విశృంఖలంగా ప్రవర్తిస్తున్నారని మరికొందరు సభ్యులు సమావేశంలో ప్రస్తావించారు. అయితే ఈ విషయమై సమావేశంలో ఏ విధమైన చర్చ జరగలేదు. గ్రామాల్లో సారాయి, గంజాయి వ్యసనపరుల ప్రవర్తనకు మహిళలు, యువతులు ఆందోళన చెందుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేయడానికి కూడా భయపడుతున్నారని వారు పేర్కొన్నారు. అయితే ఈ విషయమై సమావేశంలో ఏ విధమైన చర్చ జరుగలేదు.

# భారత దేశం గొప్ప ప్రజాస్వామ్య దేశం



**కైకలూరు,మేజర్‌న్యూస్ :** భారతదేశ గొప్ప ప్రజాస్వామ్య దేశం అని శాంతి సమానత్వం న్యాయం ద్వారా భారతదేశం అభివృద్ధి చెందుతుందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అందరిని సమానత్వం చూపుతోందని కైకలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బొడ్డు నోబుల్ అన్నారు. 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంబేద్కర్ ఫోటోని చిన్నారులకు అందించారు. ఈ సందర్భంగా నోబుల్ మాట్లాడుతూ ప్రపంచంలోనే పెద్ద ప్రజాస్వామ్య దేశం అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారా ప్రపంచ దేశాల్లో ఎక్కడా లేని సమానత్వం భారతదేశంలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహాసేన స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ వాసుపల్లి రమేష్, నియోజకవర్గ మాల మహాసేన ప్రెసిడెంట్ బంధువుల జయకుమార్, మహిళా అధ్యక్షురాలు టి మణి తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ జీవిత చరిత్ర పాఠ్యాంశంగా పెట్టాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** భారత దేశ 76వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఆదివారం ఉదయం 11 గంటలకు ఏలూరు కొత్త రోడ్లో గల నవసమాజ్ సొసైటీ కార్యాలయంలో బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా దాసరి నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ బద్దంగా పాలన చేయాలని ఆరవ తరగతి నుండి పీజీ వరకు అంబేడ్కర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా పెట్టాలని, ఇండియన్ కరెన్సీపై అంబేడ్కర్ ఫొటోని ముద్రించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నేతల రమేష్ బాబు,కొత్తల పూర్ణ మల్లికార్జున్, దాసి వెంకటేశ్వర్లు,కండవల్లి స్వామిదాసు,కర్రి వేణు గోపాల్, చందమాల దాసు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





**పెదవేగి, మేజర్ న్యూస్:** పెదవేగి మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పెదవేగి పోలీని స్టేషన్లో ఎస్ఐ రామకృష్ణ తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు భ్రమరాంబ, మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పీడీవో శ్రీనివాస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సచివాలయాలు, పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విజయరాయిలో ఉద్యోగులను సత్కరించి, విద్యార్థులకు బహుమతులు అందించారు. అదేవిధంగా దుగ్గిరాలలోని సెయింట్ జోసెఫ్ దంతవైద్య కళాశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ జిమోజెస్ పతాకావిష్కరణ చేశారు. వికార్ జనరల్ ఫాదర్ డాక్టర్ పి.బాల, నర్సింగ్ కళాశాల కరస్పాండెంట్ పాదర్ పి.జాకబ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ జి.దేవి, పీడీ ఎన్.నల్లయ్య, హెచ్వోడీలు, అధ్యాపకులు. విద్యార్థులు పాల్గొన్నారు. భోగాపురం దగ్గర జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన 235 అడుగుల భారీ జాతీయ పతాకాన్ని బూరాయిగూడెంలోని సమరసత ఫౌం డేషన్ రామాలయం అర్చకుడు గోరింకల వెంకటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా బీజేపీ ఏలూరు జిల్లా కన్వీనర్ కట్నేని కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రజల్లో జాతీయ భావాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో కేంద్ర మాజీమంత్రి కావూరి సాం బశివరావు కుమారుడు భాస్కర్ బారీ జాతీయ పతాకాన్ని ఏర్పాటు చేశారని, ప్రతి ఏడాది ఒక సామాన్యుడితో ఈ జాతీయ పతాకాన్ని ఆవిష్కరింపచేస్తున్నా మని ఆయన చెప్పారు.

## స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల జాతీయ సేవ సమితికి ప్రశంసా పత్రాలు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం కాకినాడలో జరిగిన గణతంత్ర దినోత్సవం వేడుకల్లో స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవ సమితి ప్రోగ్రామ్ ఆఫీసర్ విస్సా మాణిక్యాల రావుకు, జాతీయ సేవ సమితి వాలంటీర్ జరుగు లీలా శ్రీ రామ్‌కు అరుదైన గౌరవం లభించింది. సిఆర్ ఎస్ విశ్వ విద్యాలయం, జిండ్,హర్యానాలో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ క్యాంప్‌లో పాల్గొని జేఎన్టీయూ విశ్వవిద్యాలయం తరపున ప్రాతినిధ్యం వహించినందుకు గాను జేఎన్టీయూ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా.కె.వి.ఎస్.జి.మురళీ కృష్ణ అభినందన పత్రాలు ఆదివారం అందజేశారు. ఈ వేడుకల్లో జేఎన్టీయూ విశ్వవిద్యాలయం జాతీయ సేవ సమితి ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా.జి.శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### సూర్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్, మేనేజర్ పసుమర్తి రాము నాయనమ్మ మృతి



టి.నర్సాపురం, మేజర్ న్యూస్ : సూర్య దినపత్రిక జిల్లా మేనేజర్,జిల్లా రిపోర్టర్ పసుమర్తి రాము నాయనమ్మ పసుమర్తి సుగుణవతి (97) ఆదివారం 4 గంటల 45 నిమిషాలకు స్వర్గస్తులయ్యారు. దహన సంస్కార కార్యక్రమాలు రాము నివాసం తెలంగాణ రాష్ట్రం కల్లూరు మండలం ఎర్ర బంజర గ్రామంలో సోమవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

## గణతంత్ర వేడుకల్లో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే బాలరాజు



జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ : సర్వసత్తాక ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగంతో ప్రతి పౌరుడు ఉన్నత స్థానానికి ఎదగాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు వంక వారి గూడెం వాల్మీకి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వేడుకలలో పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన ఉపన్యాసం అందించారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఉదయ్ కుమార్ జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి జెండా ఆవిష్కరించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చిర్రి జగదంబ జండా ఆవిష్కరించారు. పి అంకంపాలెంలో ఎంపీటీసీ నాలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం వక్తలు స్వాతంత్ర్య సమరయోధులు దేశ నాయకులు చరిత్రను వివరించారు. అలాగే మిఠాయిలు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి తనికెళ్ళ సత్య రవికుమార్ ఎంఈఓ శ్రీనివాస్ యు పి ఆర్ డి నిఖిల్ పలు శాఖల అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.

### ఆర్డీవో దాసి రాజుకు ప్రశంసా పత్రం అందజేసిన జిల్లా కలెక్టర్





**నరసాపురం, మేజర్ న్యూస్:** గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆదివారం భీమవరంలో జరిగిన కార్యక్రమంలో నరసాపురం ఆర్డీవో దాసి రాజుకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. మున్సిపల్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న గుర్రం సతీష్‌కు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ, జాయింట్ కలెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

### భాష్యం పాఠశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెనుగొండ, మేజర్ న్యూస్: స్థానిక కంబాల వారి వీధిలో గల భాష్యం పాఠశాలలో ఆదివారం నాడు భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను భాష్యం పాఠశాల విద్యార్థులు తమ పసి హృదయాలలో దేశభక్తిని నింపుకొని భక్తిశ్రద్ధలతో జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఎంతో ఘనంగా నిర్వహించారని ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల చాంప్స్ ఇంచార్జ్ రాణి రోజాజీ జాతీయ జెండాను ఎగురవేసి, విద్యార్థులందరికీ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి శుభాకాంక్షలు తెలియజేశారు. పలువురు విద్యార్థులు దేశం కోసం ప్రాణం విడిచిన ఎంతోమంది స్వాతంత్ర వీరుల జీవిత గాథలను వివరిస్తూ, భారతీయుల వీర చరిత్రను తెలిపే గానాలను ఆలపిస్తూ, ఆడి-పాడి, పలు సంస్కృతిక కార్యక్రమాల్లో అలరించారు. అనంతరం ప్రిన్సిపల్ ఎన్ వి అప్పారావు మాట్లాడుతూ మన స్వేచ్ఛ, స్వతంత్రములు నాటి ఎందరో నాయకుల త్యాగఫలమని దాన్ని సవిధముగా ఉపయోగిస్తూ, దేశ ప్రగతిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది, పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం పొందిన సిఐ వెంకటేశ్వరరావు



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావుకు కలెక్టర్ వెట్రి సెల్వి ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్‌చే ప్రశంస పత్రం అందుకున్నారు. 76వ గణతంత్ర వేడుకలలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందించారు.వారిలో జీలుగుమిల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరకు ప్రశంసా పత్రం అందుకోవడంతో మండలంలోని ప్రజా ప్రతినిధులు పోలీస్ డిపార్ట్మెంట్ పాత్రికేయ మిత్రులు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావుకు శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన అందరికీ కృతజ్ఞతలు అని ఈ సందర్భంగా సిఐ పేర్కొన్నారు.

## ఆర్‌టిసి డిపో మేనేజర్ సుబ్బన్న రెడ్డికి మానవత అభినందనలు



పెనుమంట్ర,మేజర్ న్యూస్ : పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి చే బెస్ట్ ఆర్టీసీ డిపో మేనేజర్‌గా అవార్డు అందుకున్న నర్సాపురం డిపో మేనేజర్ సత్తి సుబ్బన్న రెడ్డి కి మానవత తరపున స్థానికులు అభినందనలు తెలిపారు, ఖండవల్లి కిషోర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారని బాస్కెట్ బాల్ క్రీడాకారులు ను ఎంతో మందిని తయారు చేస్తున్నారు అని పలువురు అభినందించారు.

## సమాచార శాఖ కార్యాలయంలో గణతంత్ర వేడుకలు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరులోని జిల్లా సమాచార పౌర సంబంధాధికారి కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పౌర సంబంధాధికారి ఆర్.వి.ఎస్. రామచంద్రరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యాలయ సిబ్బంది జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో డివిజినల్ పి ఆర్ ఓ సిహెచ్. దుర్గాప్రసాద్, ఏ.వి.సూపెర్వైజర్ సిహెచ్.రాంబాబు, కె.ధనుం జయరాజు ,డి.శౌరీప్రసాద్,టి. బాబురావు, పి.సాగర్, ఎస్. గంగాధరరావు, శారద,రత్నం,రేష్మ,రామారావు,మల్లిబాబు,ప్రభృతులు పాల్గొన్నారు.

## ప.గో. జిల్లా సమాచార శాఖ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేటు మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి, జిల్లా సూపరెంటెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి , జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి చేతులు మీదుగా ఉద్యోగ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందులకు గాను జిల్లా సమాచార శాఖ ఉద్యోగులు సీనియర్ అసిస్టెంట్ కెటిఎంకెఎన్ సత్యనారాయణ రాజు. టెక్నికల్ సబార్డినేటు పి.వీరభద్రం ప్రశంశా పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా డి పి ఆర్ ఓ టీ.నాగేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది వీరుఇరువురికి అభినందనలు తెలిపారు.